# జమీన్ రైతు

Regd. No. H. NL. 18
స్థాపితం: 1980
సంపుటి: 57 సంచిక: 19
9-5-1986
శుక్రవారం
14 పేజీలు: రూపాయి

స్థాపకులు: నెల్లూరు వెంకటరామానాయుడుగారు
సంపాదకుడు: నెల్లూరు శ్రీరామమూర్తి


# ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షతకు పాపం అంజయ్య ఆశపడ్డాడా?

(మా రాజకీయ పరిశీలకుడు)

కాంగ్రెస్ రాజధాని ఎప్పుడూ ఢిల్లీయే అయినా, అక్కడకు పోకముందు హడావిడిఅంతా హైదరాబాదులో వుండేది; రాష్ట్రంలో అధికారంలో లేకపోవటమేమో కాంగ్రెస్‌కు సంబంధించిన కదలికలేదు: కడకు గుసగుసలరూపంలో కూడా కాంగ్రెస్‌వాదుల కార్యకలాపాలు లేవు. ఇప్పుడు పూర్తిగా కాంగ్రెస్ హెడ్ క్వార్టర్సు ఢిల్లీయేననిపిస్తున్నది.

కాంగ్రెస్ సంగతి పోయినా: హైదరాబాదే అన్నిటికీ కేంద్రమైన తెలుగుదేశం కార్యకలాపాలుకూడా స్తబ్దుగావున్నాయి. వివాదాన్ని, విస్మయాన్ని కలిగించే ముఖ్యమంత్రి ప్రకటనసైతం ఒక్కటీ లేదు! ఏమైతేనేమి ఈవారం ఆంధ్రరాజధాని రాజకీయంగా నిద్రపోతున్నదనవచ్చు.

ఈ నిద్రలో సైతం కలవరింపు వినిపించకపోవడంలేదు. పి సి సి అధ్యక్షుడు శ్రీ జలగం వెంగళరావు కేంద్రంలో

> రాజీవ్ మంత్రివర్గం విస్తరణా మార్పా?
>
> ★ ★ ★
>
> గట్టి నమ్మకంలో వెంగళరావు?
>
> ★ ★ ★
>
> బాగారెడ్డిగారిని తొలగిస్తారా?

మంత్రికావడం ఖాయం అనేమాట వినపడకుండా వినబడుతున్నది. ఈ వదంతి హైదరాబాదులోనేకాదు, ఢిల్లీలో కూడా వ్యాప్తిలో వున్నట్టుంది. ఈ వదంతిలో ఏదో కొంత నిజమున్నదని నమ్మడానికి వేరేదాఖలాఏమీ అక్కరలేదు. వెంగళరావుగారి సంతోషమే నిదర్శనం. పార్లమెంటు సమావేశాలనంతరం కేంద్ర మంత్రిగా ప్రమాణస్వీకారం చేయబోయే కళ ఆయనలో ప్రస్ఫుటంగా కనబడుతుంది. పార్లమెంటు సమావేశాల తదనంతరం అన్నది అప్పుడు ప్రధాని రాజీవ్ గాంధీ ఆఫ్రికాదేశాల పర్యటనతర్వాతకు మారిందనుకోండి! అదీకాక ప్రధాని ప్రస్తుతం చేయబోయేది కేవలం మంత్రివర్గ విస్తరణా, లేక సమూలమైన మార్పు అనే చర్చకూడా వుంది. జరగబోయేది ఏదైనా జలగంవారికి స్థానం వుంటుందనే కాంగ్రెస్ వర్గాలు అంటున్నాయి.

వెంగళరావుగారు వెంటనే మంత్రి అయినా కాకపోయినా పిసిసి అధ్యక్షస్థానంనుండి ఆయన తప్పుకొని మరొకరిని ప్రతిష్ఠించడం సంభవమంటున్నారు. వెంగళరావు సీట్లోకూర్చోబోయేది ఎవరంటే అందరికీ అనుకూలుడైన రోశయ్య అని తొలుత అనుకోవడం జరిగింది. ఇది హైదరాబాదు వూహాగానం. కాని ఈవిషయంలో ఢిల్లీ ఆలోచన మరోవిధంగా వుండవచ్చునంటున్నారు. ఎంతలేదన్నా కాదన్నా కులాల పేచీ మన రాజకీయాలలో అనివార్యం అయిపోయింది. మన రాష్ట్రంలో ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షతకు సంబంధించి అయితేనేమి, రాజ్యసభ అభ్యర్థిత్వానికి అయితేనేమి ఇతర కారణాల వల్లనైతేనేమి రెడ్లలో తీవ్రమైన అసంతృప్తి వున్నదనే సత్యం అగ్రనాయకత్వపు గ్రహింపుకి కూడా వచ్చిందని, ఆ వర్గం వారిని కొంత సంతృప్తిపరచడానికి పిసిసి అధ్యక్షతను వారికిస్తే సరిపోతుందనే ఆలోచన నాయకులలో పాదుకొంటున్నదని అంటున్నారు. ఇది వాస్తవమైతే శ్రీ రోశయ్యకు అవకాశం వుండకపోవచ్చు. ఈ పదవికి ప్రస్తుతం ఢిల్లీ దృష్టిలో మాజీ మంత్రి శ్రీ పి నరసారెడ్డి వున్నారని వార్త. నరసారెడ్డి పూర్వం ఒకసారి ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షుడుగా పనిచేశారు. రద్దయిన శాసనమండలిలో ఆయనసభ్యుడు. అధ్యక్షపదవి దృక్పథం కలవాడని, అనవసర వివాదాలలోకి పోడని, పెద్దమనిషని ఆయనకు పేరు. ఈ రోజులలో అవి ఏదరైనా ... లో పాత కుండా బాగా తెలుసు!

ఇక్కడొక్కటి ఈ పదవికి పాపం పెద

మాజీముఖ్యమంత్రి శ్రీ టంగుటూరు అంజయ్య ఆశపడుతున్నారని ఒక వదంతి. కాంగ్రెస్ అధ్యక్షుడు, ప్రధాని అయిన రాజీవ్‌గాంధీ మంచిచూపులో వున్నవాడికే ఏపదవిఅయినా అనేది తెలిసినసంగతి. అంజయ్య మీద సదభిప్రాయంవుంటే రాజీవ్‌గాంధీ ఆయన్ను కార్మికమంత్రిత్వాన్నుండి ఎందుకు తొలగిస్తారు? అంజయ్యకు అఖిలభారత కాంగ్రెస్ కార్యదర్శిత్వం ఇవ్వబడింది వాస్తవమే. కాని ఆపదవి మంత్రిత్వం పోయినందుకు కారేకన్నీళ్ళు తుడవడానికి ఇచ్చిందేకాని, ఆయనమీద అభిమానంతో ఇచ్చిందికాదు. అగ్రనాయకత్వపు వ్యవహారసరళి తెలిసినవారికి ఈ విషయం బాగా అవగతమవుతుంది.

వీటన్నిటికంటే ఆశ్చర్యాన్ని గొలిపే వదంతి- శాసనసభ కాంగ్రెస్‌పార్టీ నాయకుడుగా శ్రీ ఎం. బాగారెడ్డి బదులు మరొకరు నియమింపబడవచ్చునని అంటున్నారు. ఆయన్ను తొలగించాలనే ఆలోచన రావడం నిజమైతే కారణం ఏమై వుంటుందా అనేది వూహించలేకున్నారు

-కొరవ 6వ పేజీలో

> చివరికది నరసారెడ్డిని వరిస్తుందా?





వివాహాది శుభకార్యాలకు - సూటింగ్స్ - షర్టింగ్స్
మీరు మెచ్చే - మీకు నచ్చే విధంగా కుట్టుటలో
నైపుణ్యతకు నిలయం - ఒకసారి విచ్చేయండి.




నెల్లూరు - వినాయకలో

మన గోపాల్‌రెడ్డి సాధించిన మరో ఘనవిజయం

విజయవంతమైన 70 రోజులు

భార్గవ్ ఆర్ట్ ప్రొడక్షన్స్



ముద్దుల క్రిష్ణయ్య

S. గోపాల్‌రెడ్డి B.Sc.(Ag)
కోడి రామకృష్ణ

# మండలాల రిజర్వేషన్లలో మంత్రి మాటే వేదవాక్కా?

పంచాయతీ మండలాలేర్పాటకముందే, ఎన్నికల ప్రశ్న ఎక్కడిదని పంచాయతీ మంత్రి శ్రీ కిరణం రామచంద్రరావు ఒక పక్క చెప్తున్నా-ఇంకోప్రక్క తెలుగు దేశం రాజకీయవర్గాలలో మండల ఎన్నికల కలకలం మొదలైంది.

అసలు మండలాల ఎన్నికలు జరుగుతాయా లేదా అన్న సందేహం ఇటీవలి వరకు అందరిలోనూ వుండింది. అయితే చంద్రబాబునాయుడు జిల్లాల పర్యటనతో పలువురు రాజకీయ నిరుద్యోగులకు, పదవీకాంక్ష పొంపుకై తపించేవారికి కొత్త ఆశలు పొటమరించాయి. చంద్రబాబు నాయుడు ఏ జిల్లాలోనూ ప్రత్యక్షంగా మండలాల ఎన్నికలు జరుగుతాయని చెప్పలేదు. కానీ పరోక్ష సూచనలు మాత్రం దండిగానే చేశారు. నెల్లూరు పర్యటనలో ఆయన కొందరు ప్రముఖులకు తొలకర్లు పడగానే ఎన్నికలు ప్రకటిస్తామని "హింట్" ఇచ్చిపోయారట.

ఇంకోప్రక్క, ముఖ్యమంత్రి ఎన్. టి. రామారావు రోజుకొకటిగా ప్రకటిస్తున్న నూతన సంక్షేమ కార్యక్రమాలు కూడా ఈ ఆశలచిగుర్లకు మరిన్ని మొగలు తొడుగుతున్నాయి. గ్రామీణ ప్రాంతాలలో, [illegible] అక్కడ అమలు జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలతో సన్నిహిత సంబంధాలు పెట్టుకోవాలని తెలుగుదేశంపార్టీ తన సభ్యులను చేస్తున్న తొందరకూడా ఈ అభిప్రాయాన్ని బలపరుస్తుంది. గ్రామాల్లో

**తెలుగు రాజకీయం**

ఎన్ని చక్కెరకార్డులున్నాయి, ఎవరికి వున్నాయి, ఎవరికిలేవు వంటి వివరాలు కూడా సేకరించమన్నారట; చెట్లు పెంచమన్నారట; క్రాంతిపథకం అమలు పర్యవేక్షించమన్నారట; ఇవన్నీ చేసినవారికే మండలాల టిక్కెట్లు అనికూడా చంద్రబాబు పరోక్షంగా హెచ్చరించారట. మరోప్రక్క గ్రామాలలోని తెలుగుదేశం కార్యకర్తలకు ఎన్నికల కార్యక్రమం గురించి శిక్షణాశిబిరాలు ఏర్పాటు చేస్తున్నారు. నెల్లూరుజిల్లాకు సంబంధించి ముత్తుకూరు, రాపూరులలో పదిహేనేసిరోజులు ఈ శిబిరాలుజరుగుతాయట. మొత్తమ్మీద తెలుగుదేశంపార్టీ మండలాల ఎన్నికలకు సమాయత్తం అవుతున్నట్లేవుంది.


ఎన్నికలమాట అటుంచితే, మండలాలకు రిజర్వేషన్లు ఇంకా పెద్దచర్చనీయాంశంగావుంది. ఏగ్రామంవెళ్ళినా రెండే రెండు ప్రశ్నలు-మామండలం రిజర్వుడు కానున్నదా? మా మండలంలో పచ్చ చొక్కాలపార్టీ పక్షాన పోటీచేసేవారెవరు? రచ్చబండలదగ్గర, వీధి అరుగులమీద పల్లెటూళ్ళలో సంభాషణలన్నీ ఇవే!

మండలాలలో హరిజనులకు, గిరిజనులకు, మహిళలకు రిజర్వేషన్లుంటాయి. వెనుకబడినతరగతులవారికికూడా కొన్నిసీట్లు కేటాయించాలనే ప్రతిపాదన వుందట; కానీ అది ఇంకా నిర్ణయదశకు చేరుకున్నట్లులేదు.

సాధారణ పరిస్థితులలో రిజర్వేషన్లు జనాభా ప్రాతిపదికపై జరగాలి, ఆయా మండలాలలో కులాలవారీగా జనాభాను లెక్కించి ఎక్కడ ఎవరు ఆధిక్యతలో

—కొరవ 8 పేజీలో

**లైఫ్‌బాయ్ ఎక్కడో ఆరోగ్యం అక్కడ**




**లైఫ్‌బాయ్**
మురికిలోని క్రిములను వదలగొడుతుంది

LINTAS L 95 203 TL
హిందూస్థాన్ లీవర్ వారి విశిష్ట ఉత్పత్తి

## పినాకిని తీరం

### భక్తవత్సలురెడ్డికి వీడ్కోలు సన్మానం

ఒక్కోసారి ఒక్కోగాలి వీస్తుంటుంది. గాలి వీచేటప్పుడు ఇంకోగాలి రావాలనుకుంటే రాదు. మొహంమండే పడమటి గాడ్పులప్పుడు, సేదదీర్చే చల్లని దక్షిణ పవనాలు ఎట్లా వీస్తాయి? మన నిత్యజీవితంలోకూడా అంతే, నిత్య జీవితంకంటే రాజకీయ రంగంలో ఏది పడితే అది వేలంవెర్రి! సన్మానాలు మొదలైతే ఇక వాటికి సందు వుండదు; విందులు ప్రారంభమైతే వాటికి ఎడతెరిపి వుండదు. మన జనం ఏదైనా చేయగలరు. పూలు చల్లిన చేతులతోనే చెప్పులూ విసరగలరు; బ్రహ్మరథం పట్టిన హస్తాలతోనే బలాదూర్ చెప్పగలరు. సీజన్నుబట్టి, రాతనుబట్టి అదైనా ఇదైనా ఏదైనా అతిగానే వుంటుంది. ప్రకృతి వైపరీత్యాలకు తట్టుకొని నిలబడినట్లే ఈ 'అతి'లకుకూడా జనం అలవాటు పడిపోయారు!

ఇది సన్మానాల సీజనుగా కనబడుతుంది. మొన్ననే శ్రీమతి బెజవాడ ఈశ్వరమ్మగారికి నెల్లూరులో సన్మానం జరిగింది. పాల్గొన్న పెద్దలు ఆమె సేవలను ప్రస్తుతిస్తూ మాట్లాడారు. ఎవరు మాట్లాడడానికైనా, ఆమెను జి. వి. ద్వారా ప్రజాసేవారంగంలో ప్రవేశపెట్టిన స్థానిక సమితిరాజు సామంతు సుబ్బారెడ్డి గారిలాంటి వారికితప్ప, ఈశ్వరమ్మగారిని గురించి బయటవారికి ఏమితెలుసు? ఆమెనుగురించిగాని, ఆమె సేవలనుగురించి గాని, ఏమి మాట్లాడగలరు? సంఘసేవకు సన్మానం అన్నారు కాబట్టి సహజంగా ఆసేవలనుకొనియాడుతూ మాట్లాడుతారు; అది సాంప్రదాయం, మర్యాద!

నాకు గతవారం స్ఫురించలేదు. కొంటెతనంగాదు - మనస్ఫూర్తిగానే నాకనిపించింది - వాస్తవానికి చమత్కారపు ముసుగువేసి చురకతగిలించే శ్రీ బెజవాడ పాపిరెడ్డిగారు ఆ సభలో ఒక వక్త అయివుంటే ఏమిమాట్లాడివుండేవారో కదా అనిపించింది! ఆయన భాషణలు వినే భాగ్యాన్ని సన్మానసంఘం కల్గించలేదు.

నేను అసలు ప్రస్తావించదలచింది ఈవారంలో జరిగిన మరోసన్మానాన్ని గురించి. సమితిఅధ్యక్షుడుగా ఇరవైఏళ్ళ సర్వీస్ గడిపిన సందర్భంలో శ్రీ జనం భక్తవత్సలురెడ్డికి ఇందుకూరుపేటలో సన్మానం చేశారట; కార్యక్రమం అయిపోయినతర్వాత ఎక్కడో కరపత్రంలాంటి ఆహ్వానపు కాగితాన్ని చూశాను. సన్మానకర్తలు ఎవరు, ఎంత దండారు, ఏమి చేశారు, ఎట్లాచేశారు వగైరా వివరాలంతా మనకు అనవసరం.

అసలు ఇప్పుడు సన్మానానికి సందర్భమేమిటి? ఇది అభినందన సన్మానమా, వీడ్కోలు సత్కారమా? జవాబు వస్తున్నది; సమితులు రద్దుకావచ్చుననే వదంతులున్నాయి. అందువల్ల భక్తవత్సలురెడ్డిగారికి మొన్న జరిగిన సన్మానం వీడ్కోలు సన్మానమే అవుతుంది. భక్తవత్సలురెడ్డిగారి రాజకీయ జీవితం సమితి అధ్యక్షతతో ప్రారంభమైంది; సమితి రద్దుతో ఆయన రాజకీయజీవితమూ రద్దవుతుందో లేక కొనసాగుతుందో చెప్పలేముగాని, దేనికైనామంచిదని ఆయనభక్తులు [illegible] వీడ్కోలు చెప్పినట్టున్నారు.

నిజమే; కామధేనువులు కల్పతరువులాంటి కోఆపరేటివ్ సెంట్రల్ బ్యాంకి అధ్యక్షత, ఏ.ఆర్. కాలేజి కమిటీ అధ్యక్షతలు మినహాయిస్తే పాపం భక్తవత్సలరెడ్డి సమితి అధ్యక్షత తప్ప మరేవున్నత పదవిని అందుకోగలిగాడు? ఆ సమితి అధ్యక్షతైనా రెండుసార్లు కాంగ్రెస్‌వల్లనే వచ్చింది. కాంగ్రెస్‌నువదలి ఏదో బావుకుందామని జనతాపార్టీలోదూరి ఒకసారి పార్లమెంటుకు, ఇంకోసారిఅసెంబ్లీకి పోటీచేసి పెద్దశరీరానికిశ్రమకలిగించినా ప్రయోజనం లేకుండాపోయింది. జి. వి. [illegible] పదవి ఆశిస్తే ఆ ప్రయత్నమూ నెరవేరలేదు. సమితి అధ్యక్షత అచ్చివచ్చినట్లు భక్తవత్సలరెడ్డి ఇంకేపదవీ అచ్చిరాలేదు; అచ్చివచ్చేదేంది, అసలు రాలేదు! నేడో రేపో అదికూడాపోతే ఏమిచేయాలి? ప్రస్తుతానికి బ్యాంకికూడాలేదు; రేపు కాలేజి వుండబోదు.... సన్మానమంటే భక్తవత్సలురెడ్డిమనసులో ఇవన్నిమెదిలాయో లేదోగాని, నాకుమాత్రం అనిపిస్తున్నది!

ఏ. సి. సుబ్బారెడ్డి రాజకీయవారసుడై వుండవలసినవాడు భక్తవత్సలరెడ్డి కాసు మంత్రిగా వుచ్చస్థితిలో వున్నపుడే ఏ. సి., అధికార అనధికార ముఖ్యులకు సంజీవరెడ్డికి పోటీగా భక్తవత్సలరెడ్డిని పరిచయం చేశారు; సమితి అధ్యక్షుణ్ణిచేశారు అయినా భక్తవత్సలరెడ్డి ఎదుగుబొదుగూ లేకుండా ఆ

—కొరవ 8వ పేజీలో



Vijay - a friend of your family

సేల్స్ మరియు సర్వీస్ :

బాబు ఎలక్ట్రానిక్స్

రావువీధి (ఫోన్: 4212) నెల్లూరు

## నెల్లూరు నలుచెరగుల్లో

### విహార్మకుడు

### రామానాయుడు జయంతి

'జమీన్ రైతు' స్థాపక సంపాదకుడు కీ. శే. నెల్లూరు వెంకటరామానాయుడు జయంతి సందర్భంలో ఈసారి జూన్ 3 తేది శ్రీ వి. ఎస్. ఆర్. కృష్ణ సన్మానించ బడుతారు. డాక్టర్ బెజవాడ గోపాలరెడ్డిగారు అధ్యక్షత వహిస్తారు. రాష్ట్ర రైతుసంఘ కార్యదర్శి, రామానాయుడు గారిని- జమీన్‌రైతును బాగా ఎరిగిన శ్రీ వై. వి. కృష్ణారావు ఉపన్యాసకుడుగా ఆహ్వానింపబడివున్నారు.

వి. ఎస్. ఆర్. ప్రస్తుతం ఏ పత్రికలోనూ పనిచేయడంలేదు; ఆంధ్రజ్యోతి దినపత్రికలో 'ఇంటి-బయట' శీర్షికలో వివిధ విషయాలపై ఆసక్తికరంగా వ్రాస్తున్నారు.

సభ 3-6-86 తేది సా. 6-30 లకు టవున్‌హాలులో జరుగుతుంది.

జమీన్‌రైతు అభిమానకోటికంతా ఇదే మా హృదయపూర్వక ఆహ్వానం.

### ముఖ్యమంత్రి

ముఖ్యమంత్రి శ్రీ ఎన్. టి. రామారావు 12 తేది ఉదయం 9-30 గంటలకు మద్రాసునుంచి హెలికాప్టర్‌లో నెల్లూరు వస్తారు; బ్రదర్ శ్రీనివాసులురెడ్డి కుమారుడి కళ్యాణమహోత్సవం వీక్షించి 11 గంటలకు హెలికాప్టరారూఢుడై కృష్ణా జిల్లాకు తరలిపోతారు.

పాపం అంజయ్య యాదగిరిగుట్టకు 'యాదగిరిలో' వెళ్లాడని గొంతుచించుకుని రంకెలేసిన ఎన్టీఆర్, వ్యక్తిగత కార్యక్రమాలకు ఇప్పుడు హెలికాప్టరెట్లా వాడుతున్నారోమరి!

### మంత్రుల దండు

పెళ్ళికి పెద్ద మంత్రులదండే తరలి వస్తోంది. ఇప్పటివరకు శ్రీనివాసులురెడ్డి గారితోపాటు, అడవుల మంత్రి శ్రీ మహీపాల్ రెడ్డి, గిరిజనుల మంత్రి శ్రీ జి. రామారావు కార్యక్రమాలు మాత్రం వచ్చాయి. స్పీకర్ శ్రీ జి. నారాయణరావుగారుకూడా వస్తున్నారు.

### 50 లక్షల లక్ష్యంతో దశరథరామరెడ్డి ధర్మనిధి

ఒక్కోవ్యక్తిలో ఔదార్యం ఎప్పుడు కట్టలు తెంచుకొని ప్రవహిస్తుందో, ధర్మబుద్ధి ఎప్పుడు ఎంతగా వికసించి పరిమళిస్తుందో, ఒక్కోవ్యక్తిలో శాశ్వతంగా చరిత్రలో నిల్చిపోయే కార్యాలు చేయాలనే సంకల్పం ఏ అమృత ఘడియలో చోటు చేసుకుంటుందో ఊహించలేము, చెప్పలేము.

అటువంటి మహత్తరకార్యానికి పూనుకోవడంద్వారా శ్రీ అరుగుంట దశరథ రామరెడ్డి చరితార్థులవుతున్నారు; తన జీవితాన్ని సార్థకం చేసుకొంటున్నారు.

దశరథరామరెడ్డి ఇంటిపేరు 'ఎ' అంటే చాలమందికి అరుగుంట అని తెలియదు; వృత్తిపరంగా ఆయన ఆడిటరు కాబట్టి 'ఎ' అనేది దానికి సంకేతమేమో నని పెక్కుమంది అభిప్రాయం. బహుజనాభిప్రాయమే తన అభిప్రాయమూ అనుకున్నారేమో. శ్రీ దశరథరామరెడ్డి 18 12 85తేది మద్రాసులో తనపేరుతో రిజిస్టరు చేసిన ఒక ధర్మసంస్థకు "ఆడిటర్ దశరథరామరెడ్డి చారిటీస్" అని నామకరణం చేశాడు

ఈ ధర్మసంస్థ కేంద్రం ప్రస్తుతానికి మద్రాసు. దీనికి పదిమంది ధర్మకర్తలను నియమిస్తూ శ్రీ దశరథరామరెడ్డి ఈ సంస్థ

—తరువాయి 6ఎ పేజీలో

## రచ్చకెక్కిన కలెక్టరు- ఇర్రిగేషన్ శాఖలు!

కనిగిరి రిజర్వాయర్ నీటిని అనధికారికంగా రెండవ పంటకు విడుదల చేయడం, ఇప్పుడు రెండుశాఖల మధ్య ఇద్దరు అధికారులమధ్య ప్రచ్ఛన్నయుద్ధం సృష్టిస్తున్నది: ప్రతిష్టాసమస్యగా పరిణమిస్తున్నది.

మొన్న 1 తేది జరిగిన ప్లానింగ్ బోర్డు సమావేశంలో కలెక్టర్ శ్రీ జన్నత్ హుసేన్ ఈ అంశం ప్రస్తావించి, అవినీతికి పాల్పడిన ఇంజనీర్లను సస్పెండ్ చేస్తానని హెచ్చరించారు. ఈ విషయమై సమగ్ర నివేదిక ఇవ్వమనికూడా ఆయన ఎస్. ఇ. ని ఆదేశించారు.

ఇదిట్లావుంటే పి డబ్ల్యు డి సెంట్రల్ డివిజన్ ఎగ్జిక్యూటివింజనీరు శ్రీ ఎస్. వి. ఎన్. కుమార్ 8 తేది డి పి ఆర్ ఓ ద్వారా ఒక పత్రికాప్రకటన పంపాడు. అనధికారికంగా నీటిని విడుదలచేశారన్న కలెక్టర్ ఆరోపణ నిజంకాదని అందులో ఖండించాడు మూడువేలఎకరాల తీరవజా స్తితోసహా 14400ఎకరాల ఆయకట్టు రెండవపంటకు నీరివ్వాలని అనుకున్నామని. అయితే జనవరి వర్షాలవల్ల చెరువులో నీరు పుష్కలంగావుండడం, రైతుల విజ్ఞాపనలూరావడంతో మరొక రెండువేల ఎకరాలకు అదనంగాఇస్తామని కలెక్టరుకు ప్రతిపాదనలు పంపామని, అంతకుమించి అనధికారికంగా నీళ్ళిచ్చిందిలేదని ఇ. ఇ. చెప్తాడు.

ఈప్రకటన పత్రికలకు చేరినతర్వాత కలెక్టరుకు తెలిసిందట. రాత్రికిరాత్రి దిన పత్రికల ఆఫీసులకు ఫోన్‌చేసి, అది ప్రచురితంకాకుండా నిలిపివేశారట.

కలెక్టరుకేకాదు, పి. డబ్ల్యు. డి. ఎస్. ఇ. కి కూడా దీనివిషయం తెలిసినట్టులేదు. సంబంధిత పున్నతాధికారులకుకూడా చెప్పకుండా, కలెక్టరుపై ఖండన వ్రాసిపంపగల్గారంటే, ఇర్రిగేషన్ శాఖాధికార్లకు ఏదైనా రాజకీయశక్తి అండ

—తరువాయి 6బి పేజీలో


శ్రీ సరస్వతి విజ్ఞాన విహార్

(ఇంగ్లీషు మీడియం స్కూలు)

ఫోన్ నం. 8222

16/1147, గాంధీనగర్, నెలూరు-524 001

ప్రధానోద్దేశము : శారీరక, మానసిక నైతిక, సాంఘిక, ఆధ్యాత్మికశక్తులతో సంపూర్ణత్వము సాధించగల వ్యక్తి నిర్మాణం.

ప్రత్యేకతలు :

1) గరిష్ఠ ఉపాధ్యాయ విద్యార్థి నిష్పత్తి 1 : 15

2) గరిష్ఠ తరగతి పరిమితి 25

3) నాలుగు భాషలతో, శారీరక, సాంకేతిక, కళలతో శిక్షణ

4) సంస్కృతం, సంగీత, నృత్య తరగతులు బయటివారికికూడ బోధించబడును. ప్రవేశమునకు కరస్పాండెంటును సంప్రదించండి.









## ప్రథమ వర్ధంతి

పూజనీయులు, ప్రేమాస్పదుడు వ్యాపారదక్షుడు

### శానాతి రాధాకృష్ణయ్యగారు

స్వర్గస్తులై 13-5-86కు సంవత్సరం గడిచింది.

వారి ప్రథమవర్ధంతి కోటిలో మా స్వగృహమున జరుగును.

వారికి మా ప్రగాఢ శ్రద్ధాంజలి.

-: కుమారులు :-

శానాతి చైతన్యకుమార్, అనిల్, సుధీర్.

# నెల్లూరు ముచ్చట్లు

(6 వ పేజీ కొరవ)

చేయదగిన ధర్మకార్యాలనుకూడా నిర్దేశించారు. దీనికి ప్రాంతీయ పరిధులు లేవు; దేశమంతా ఈ చారిటీస్‌కు సేవా రంగమే అవుతుంది. అంతేకాదు కుల మత వర్గాతీతమైంది దీని ఆశయం. అది కూడాకాక- దాని సేవా సహాయకరంగం బహు విస్తృతమైంది. విద్య మొదలు సాంస్కృతిక వికాసం వరకు అన్నిరంగాలకు ఈ సంస్థ తన సహాయక హస్తాన్ని చాచవచ్చు. ముఖ్యంగా పేదల సముద్ధరణ ఇందులో కేంద్రకం విశేషం. ఈ రంగాలలో ఈ సంస్థ తనకు వుచితమనుకున్న రీతిగా నిధులను వినియోగించవచ్చు.

ఈ సంస్థ సహాయక కార్యక్రమాలు 1991 లో ప్రారంభమవుతాయట. అనాటికి యాభైలక్షల రూపాయలైనా ఈ ధర్మనిధికి సేకరించిపెట్టాలని శ్రీ దశరథరామిరెడ్డి లక్ష్యం, పట్టుదల. అంటే తాను రిటైర్ కాదలచుకున్న 1991 కి ఈ ధర్మ సంస్థ పుష్కలమైన నిధులతో పరిపూర్ణ రూపాన్నిపొంది సేవారంగంలో అడుగు పెట్టాలని ఆయన అభిలాష. ఈ ధర్మసంస్థను రిజిస్టరు చేసేనాటికి ఆయన ఆరు లక్షల రూపాయలు సేకరించగలిగినట్టుంది; ఇప్పటికి మొత్తం రెట్టింపుకు మించినా మించి వుండవచ్చు. యాభై లక్షల లక్ష్యాన్ని చేరుకోగలమనే ఆత్మవిశ్వాసం దశరథరామిరెడ్డిగారిలో నిండుగావుంది.

దశరథరామిరెడ్డిగారు ఈ ధర్మ సంస్థ విషయం తానుగా వెల్లడించలేదు. తెలిసికొని అడిగినప్పుడు తానేదో భగవత్ కార్యాన్ని చేస్తున్నానన్నంత సంతృప్తి, సంతోషం, వుత్సాహం ఆయనలో తొణికిసలాడాయి. నెల్లూరు జిల్లావాసులెవరూ ఇంతవరకు ఇంతపెద్ద ధర్మసంస్థను నెలకొల్పలేదు, ఇంతపెద్ద నిధిని లక్ష్యంగా పెట్టుకోలేదు; ఇంత విశాల ప్రాతిపదికను ఏర్పరచలేదు. పూర్వపుణ్య విశేషమేమో ఆ ప్రాప్తం శ్రీ దశరథరామరెడ్డికే లభించింది; దశరథరామరెడ్డి చేపట్టిన కార్యం నిర్విఘ్నంగా కొనసాగాలని, ఆయన లక్ష్యం నెరవేరాలని ఆకాంక్షిస్తూ, నిశ్శబ్దంగా ఇంతమంచి పని ఇంతపెద్ద పని చేసినందుకు ఆయనను అభినందిస్తున్నాము.

## మరొక నౌక

కృష్ణపట్నం రేవుకు 15000 టన్నుల యూరియాతో ఈవారంలో ఒక నౌకవచ్చింది. యూరియా దిగుమతి ప్రారంభమై లారీల రవాణాసందడి ఎక్కువగానేవుంది. ఈ రేవుకు వచ్చిన నౌకలలో ఇది ఏడవది.

## అలజడులు

గూడూరు ప్రభుత్వ డాక్టరునుగూర్చి మంచిమాట రావడంలేదు. ఎవరాయన?

వంగం మండల కార్యాలయంలో అడంగల్లు అమాంతం మారిపోతున్నాయని, సాక్షాత్తు రెవిన్యూమంత్రిగారి సాన్నిధ్యంలోనే ఈ ప్రస్తావన వస్తే శ్రీవారు అర్ధనిమీలిత నేత్రాలతో పెదవికదపకుండా చూస్తుండిపోయారని ఒక వార్త. ఎవరా మంత్రాధికారి? మార్పు చేస్తున్న ఉద్యోగి ఎవరు?

## నెల్లూరు బజారు

| | | |
|---|---|---|
| మొలగొలుకు | పుట్టి | 1400.00 |
| ఐ. ఆర్. 20 | | 1350.00 |
| పిల్లిపెసలు | తూము | 170.00 |
| పచ్చపెసలు | ,, | 217.00 |
| మినుములు | ,, | 225.00 |
| మిరపకాయలు | 10 కె. జి. | 75.00 |
| | | నుండి 84.00 వరకు |
| చింతపండు | ,, | 70.00 |
| | | నుండి 120.00 వరకు |
| వేరుశెనగకాయ | ,, | 45.00 |
| | | (పుట్టి రూ 2070.00) |
| వేరుశెనగ నూనె | 10 కె. జి. | 154.00 |

## నీటిమట్టం

| | |
|---|---|
| కనిగిరి రిజర్వాయరు | 13.55 అ. |
| సర్వేపల్లి | 6.00 అ. |
| నెల్లూరు చెరువు | 13.05 అ. |

## జనవాణి

(3వ పేజీ కొరవ)

చెప్పుకోవడంవల్ల, ఓపెన్‌హార్ట్ సర్జరీ అవసరమని మద్రాసు హృద్రోగ నిపుణులు సలహా ఇచ్చారు.

ఈ శ్రీనివాసులు కుటుంబం పేదరికంతో బాధపడుతూంది. వెనుక ముందు ఆదుకునే బంధువర్గంలేదు. సంతానం, పసివయస్సులో వున్నారు. కుటుంబ ఆర్థికపరిస్థితి, దాదాపు 50 వేలు వ్యయమయ్యే ఈ శస్త్రచికిత్సకు బొత్తిగా అనుకూలమైనదికాదు. ఆపరేషను జరగకుంటే ప్రాణానికే ప్రమాదం.

దిక్కుతోచనిదశలో, కడు దీనస్థితిలో వున్న బడుగు బడిపంతులును ఆదుకోవలసిందిగా, శక్తిమేర చేయూత నందించవలసిందిగావిజ్ఞప్తి చేస్తున్నాను. వివరాలు నా చిరునామాకు పంపవచ్చు.

బాపనపల్లె వెంకటసుబ్బయ్య
కోవూరు ప్రిన్సిపల్
టి. ఎస్. సి. ప్రభుత్వ జూనియర్ కాలేజి


**FOR SALE**

3 Bed Roomed Modern Newly Constructed House with attached Bath Rooms near Journalist. Colony Suitable for Company Guest House also.

Contact Phone:
6578 - 6677


## సవరణ

2-5-86 తేది జమీన్‌రైతు 11వ పేజీ వల్లూరు గ్రామపంచాయతీ టెండరు ప్రకటనలో టెండర్లు స్వీకరించుటకు ఆఖరు తేది 5-5-86 బదులుగా 12-5-86 అని సవరించుకోమనవి.

-డి. రవిచంద్రారెడ్డి,
సర్పంచ్.


**WANTED**

Graduate to teach in

**Srujana School**

Our aim is to give Education relevant to the needs and experience of disadvantaged village children.

We want them to learn by doing and understanding, not by memorising.

Applicant must live in the village and undergo a period of training on the job. Please write, giving details of your qualifications and interests to Srujana School, Gandhi Ashram, Pallipadu Indukurpet Tq., Nellore Dist.



**జమీన్‌రైతు చందా**


| | |
|---|---|
| ఆరు నెలలకు | 26.00 |
| సంవత్సరానికి | 50.00 |
| విడి ప్రతి | ఒక రూపాయి |



National నిప్పో స్పెషల్




నిప్పో స్పెషల్ ఎప్పుడూ సరిక్రొత్తగా 'టాప్ సీల్'తో నాణ్యతకి సంబంధించిన ISI చిహ్నంతో వస్తుంది. టాప్ సీల్ వున్న మొట్టమొదటి పేపర్‌క్లాట్ బ్యాటరీ నిప్పో స్పెషల్. ప్రపంచ ప్రసిద్ధిచెందిన నేషనల్ కంపెనీ (జపాన్) సాంకేతిక విధానంతో ఇది తయారుచేయబడింది. అత్యుత్తమంగా పనిచేస్తుంది. దీర్ఘకాలం మన్నురుంది. టార్చ్‌లైట్లకి మరియు ట్రాన్సిస్టర్లకి అనువైన బ్యాటరీ నిప్పో స్పెషల్.



నిప్పో స్పెషల్

ప్రపంచ ప్రసిద్ధిచెందిన జపాన్‌లోని నేషనల్ కంపెనీ సాంకేతిక విధానంతో తయారుచేయబడింది.

## వి. ఆర్. ట్రేడ్ లింక్స్

అత్తితోట అగ్రహారం, (ఫోన్: 6830), నెల్లూరు-524 001

రియల్ ఎస్టేట్ కమీషన్ ఏజెంట్: వి. రామారావు

ఈ క్రింద తెలిపిన నెల్లూరు టౌనులోని ఇండ్లు అమ్మకమునకు గలవు. దయచేసి వెంటనే సంప్రదించండి.

| | | స్థలము (అం.) | కట్టుబడి (అం.) |
|---|---|---|---|
| 1) ఎ. సి. నగర్‌లో | (సుమారు) | 45 | 42 |
| 2) బాలాజీనగర్‌లో | | 35 | 18 |
| 3) రేస్కు గార్డన్‌లో | | 70 | 42 |
| 4) దర్గామిట్టలో | | 62 | 24 |
| 5) అత్తితోట అగ్రహారంలో | | 28 | 36 |
| 6) రాజీవారి వీధిలో (పెద్దబజారు) | | 25 | 27 |
| 7) మూలాపేటలో (బ్రాహ్మణవీధి) | | 16 | 11 |
| 8) పప్పులవీధి పార్కు దగ్గరలో | | 16 | 22 |
| 9) శ్రీనివాస అగ్రహారంలో | | 44 | 30 |
| 10) కాపువీధి దగ్గర నాయిబ్రాహ్మణవీధిలో | | 18 | 30 |
| 11) సావిత్రినగర్‌లో | | 33 | 16 |
| 12) లక్ష్మీపురంలో | (మూడు అంతస్తులు) | 56½ | 47½ |



## హాస్టల్ జ్యోత్స్న

175, Lloyds Road, MADRAS-86

Phone; 473421

మా హాస్టల్ దశమ వార్షికోత్సవ సంబర సందర్భాన.... ఈ హాస్టల్ ఆరంభానికి ఆయువుపోసి, ప్రోద్బలానికి ఆజ్యంపోసిన మహా దాత స్వర్గీయ ఆర్. ఎల్. రెడ్డిగారికి, మా హాస్టలు శ్రేయస్సును సదా కాంక్షిస్తూ, మా అభివృద్ధిని ఆశించే మా హితైషి ఆనం సంజీవరెడ్డిగారికి, పిల్లల క్రమ శిక్షణకు విద్యాభివృద్ధికి, వారి ఉన్నతికి సర్వవేళలా మాతో సహకరిస్తున్న శారదా హైయ్యర్ సెకండరీస్కూలు ప్రిన్సిపాల్ వసంతలక్ష్మి ఎం.ఏ.,బి.టి., గారికి..........

ఇంతకాలం నాకు సహాయ సహకారాలందించిన తల్లిదండ్రుల సహృదయతకు.......... నీరాజనములు, శుభ సుమాంజలులు, నమోవంద నలు, అభివందనములు,

ఇన్నేళ్ళుగా, మాతో సహవాసంచేసి, మా సుశిక్షణలో, క్రమశిక్షణలో వృద్ధిచెందుతున్న, ఉత్కృష్టితికివచ్చిన ప్రస్తుతపు, పూర్వపు విద్యార్థినీ విద్యార్థులకు నా ఆశీస్సులు,

పది వసంతాలుగా, నెరపిన నాకృషి,విద్యార్థుల భవిష్యత్తుకు సుమం తాల పరచిన నా శిక్షణ ఇకపైకూడా అలాగే వుంటుందని సవినయంగా మనవిచేసుకుంటూ..........

సదా మీ

P. V. SUBBA REDDY,
(Correspondent)





Phones: 4644 5967

## INFANT JESUS PUBLIC SCHOOL

NELLORE-524 004

Recognised by C B S E New Delhi.

Announces Admissions Into

## L. K. G., U. K. G., and Class I to X.

Both for Residential and Non-Residential Students for the Academic Year 1986-'87

For details Contact ;
JOSEPHINA, M. A. B Ed.,
Correspondent



## ఇల్లు అద్దెకు ఇవ్వబడును

జెక్కీమిట్టలో నేరుగా ఉన్న రోడ్డులో అసిస్టెంట్ కమీషనర్ ఆఫ్ ఎక్సైజ్ ఆఫీసుకు ఎదురుగా, అన్ని వసతులతో కట్టించిన పెద్ద ఇల్లు కాపురమునకు మాత్రమే ఇవ్వబడును.

వివరములకు అదే చోట
ఉ. 10-12గం.వ. సా. 4-6 గం.వ.


## ప్రకటన

ఇందుమూలముగా యావన్మందికి తెలియజేయడమేమనగా నా కక్షిదారు నెల్లూరుజిల్లా నెల్లూరుటవున మూలపేట బట్వాడిపాళెం కాపురస్తురాలు నందిపూడి పెంచలయ్య కుమార్తె అయిన లోద్రమ్మ అను ఆమె తండ్రి సుమారు 15 సంవత్సరములక్రితం చనిపోగా, సదరు లోద్రమ్మ తల్లి అయిన నందిపూడి వెంకటరత్నమ్మ తన భర్త ద్వారా ఆమెకు సంక్రమించిన షెడ్యూలు దాఖలాఆస్తిని 21-5-73 తేదిన వీలునామాద్వారా మా కక్షిదారునకు సంక్రమింపజేసినది. అది లగాయతు మాకక్షిదారు షెడ్యూలు దాఖలా ఆస్తిని సర్వ హక్కుభుక్తములతో అనుభవిస్తూ మునిసిపాలిటివారికి చెల్లించవలసిన పన్నులు వగైరా తానే చెల్లిస్తూ, సదరు షెడ్యూలు దాఖలా ఆస్తిని స్వాధీన అనుభవ సర్వహక్కులు కలిగి అనుభవించుచున్నది. యిట్లుండగా, మా కక్షిదారు 1979 సం.లో అనారోగ్య పరిస్థితిలోవుండి మనస్థిమితములేని సమయములో ఆమె అక్క కుమారుడైన గ్యారా ఇంద్రకుమార్ అనే వ్యక్తి మా కక్షిదారును మోసగించి, ఏవో ఖాళీ కాగితములపై సదరు లోద్రమ్మ వేలుముద్రలు వగైరాలు వేయించుకొని షెడ్యూలు దాఖలా ఆస్తిని 11-10-79 తేదిన తన పేరట సెటిల్‌మెంటు దస్తావేజు సృష్టించుకొని యున్నారు దర్మిలా సదరు గ్యారా ఇంద్రకుమార్‌చేసిన మోసకరమైన కుట్ర కార్యమును తెలుసుకొని మా కక్షిదారు 15-3-83తేదిన లోగడ 11-10-79 తేదిన సదరు గ్యారా ఇంద్రకుమార్ సృష్టించిన సెటిల్‌మెంటు దస్తావేజును రద్దుపరుస్తూ రివోకేషన్ దస్తావేజును నెల్లూరు సబ్ రిజిస్ట్రారువారి కార్యాలయములో రిజిస్టరు చేయించుకున్నది. సదరు గ్యారా ఇంద్రకుమార్‌కు షెడ్యూలు దాఖలా ఆస్తికి ఎలాంటి హక్కు భుక్తములులేవు షెడ్యూలు దాఖలా ఆస్తిపై మా కక్షిదారుకు మాత్రమే సర్వహక్కులు కలిగియున్నది. షెడ్యూలుదాఖలాఆస్తిని ఎవరికైనను అన్యాక్రాంతము చేయబడినయెడల అట్టి అన్యాక్రాంతములు చెల్లనేరవు. అట్టి అన్యాక్రాంతములకు మా కక్షిదారుకు ఎలాంటి బాధ్యతలు ఉండనేరవని ఇందుమూలముగా హెచ్చరిక చేయడమైనది.

ఆస్తి షెడ్యూలు

నెల్లూరు డి. రి. యిలాకా నెల్లూరు రిజిస్ట్రారులో చేరిన నెల్లూరు టవున మూలాపేట బట్వాడిపాళెంలోని వార్డు నెం. 24 రు. డోరు నెం. 776 రు గల పూరి ఇల్లు. ఖాళీ స్థలమునకు హద్దులు: (తూ) నందిపూడి చిన్నమ్మ ఇంటి గోడ (ద) వీధి (ప) గుర్రం కొండయ్య ఇల్లు (ఉ) గుర్రం చిన్నయ్య ఇల్లు ఈ హద్దులలో 12 అంకణములు (80 248) చ మీ. స్థలమున్ను ఇందులో ని సుమారు 3 అంకణములు (20 268) చ.మీ. పూరియిల్లున్నూ పైనప్రా అడుగు స్థలం యావత్తు ఈజమెంటు హక్కులు,

నెల్లూరు
5-5-86

-బొజ్జి యాధి
అడ్వకేటు,


శ్రీ రంగనాథ పరబ్రహ్మణేనమః

శ్రీ తల్పగిరి రంగనాథస్వామివారి

## చందనాలంకార సేవ - ఆహ్వానము

14-5-86 నుండి 16-5-86 తేది వరకు

14-5-86 తేది రా॥ 7 నుండి 9 గంటలవరకు
తిరుపతి, మాస్టర్ చక్రవర్తి, దామలతవారిచే వయోలిన్
ఉభయకర్త: టి. సుబ్బారెడ్డి

15-5-86 తేది రా॥ 7 నుండి 9 గంటలవరకు
నెల్లూరు, మిట్టదొడ్డ సావిత్రి బృందంచే భరతనాట్యం
ఉభయకర్త: రామకృష్ణా ఎలక్ట్రికల్స్

16-5-86 తేది సా॥ 6 నుండి 9 గంటలవరకు
శ్రీ తల్పగిరి రంగనాథస్వామివారి మూలవరులకు
చందనాలంకార సేవ-దర్శనము
ఉభయకర్తలు: మాగుంట సోదరులు

16-5-86 తేది రా॥ 7 నుండి 10 గంటలవరకు
హైదరాబాద్, స్వాతి శోభనాద్రి వారి బృందం భరతనాట్యం
ఉభయకర్త: ఎ. అశోక రెడ్డి

భక్తులెల్లరు శ్రీ స్వామివారిని దర్శించి తరించ ప్రార్థన.

ధర్మకర్తల మండలి | కార్యనిర్వాహణాధికారి



## RR SUPER MARKET

C. C. S. COMPLEX
Opp. Madhav Theatre
NELLORE - 524 001

పై షాపింగ్ మార్కెట్‌నందు " లేడీస్ బ్యూటీ పార్లర్ " నడుపుటకు అనుభవము కలవారు సంప్రదించగలరు.

Phones: Office - 4980
Residence - 3405


## నిర్యాణము



19-5-1922 3-5-1986

జొన్నలగడ్డ కామాక్షమ్మ

3-5-86 తేది శనివారం రాత్రి గం. [illegible]కు స్వర్గస్థురాలైనది.

నెల్లూరు ద్రోణంరాజువారి వీధి లోని మా స్వగృహమునందు

1[illegible]-5-86 తేది దశాహము జరుగును

జొన్నలగడ్డ కృష్ణయ్య (భర్త)
ప్రిన్సిపాల్.
శ్రీ కృష్ణా టెక్నికల్ ఇన్‌స్టిట్యూట్, నెల్లూరు.

జె వి యస్. ఆర్ యస్. ప్రకాష్ (కుమారుడు) జె పి లక్ష్మి (కోడలు)

కుమార్తెలు, అల్లుళ్ళు, మనుమలు, మనుమరాళ్లు,

# జిల్లావార్తలు

(6వ పేజీ తరువాత)

…మని ప్రతినిధులచేత విచారింప చేయవలెను. వీటి రేటు విషయంలో దారుణంగా, నిర్లక్ష్యంగా వుండడం రైతులు గగ్గోలు పెడుతున్నారు. హాహాకారాలు చేస్తున్నారు.

…చ్చిన వేలు వసూలు కాకుంటే వ్యాపారం దిగజారిపోతుంది. కానీ రైతు కష్టం కూడా గమనించాలి కదా! ఇలాంటి ప్రకృతి వైపరీత్యాలు వస్తే ఎక్కువగా నష్టపోయేది రైతు: తర్వాత చేపట్టే సహాయ కార్యక్రమాలలో లాభపడేది వ్యవసాయ కూలీలు: ప్రభుత్వం వీటికి చెల్లించే ఇలాంటి గిట్టు రూపాలలో రైతుకు చిల్లిగవ్వ చేరడంలేదు. మరి, ప్రభుత్వం రైతుకు నష్టపరిహారం కట్టివ్వకపోతే పోయింది. గొంతుమీద కత్తిలాంటి అప్పుల వసూలైనా మానడం అవసరం కాదా? ఆ మాత్రం మానవతా దృక్పథమైనా అలవాటు లేకపోతే ఇక రైతుకు దిక్కెవరు?

నిజానికి రైతులు, రైతు సంఘాలు ఆందోళన చేసి అయినా రైతును ఆదుకోవడం అవసరం.

**కాకరపాడు**

**దేవుళ్ల నెత్తుకుపోయారు**

ఎ.ఎస్.పేట ఏరియాకి చెందిన కాకరపాడు రామాలయంలోని ఐదుగురు దేవుళ్ళను దొంగలెత్తుకుపోయారు. ఈ దేవుళ్ళ వెల, సుమారు మూడువేలట.

**వాసిలి టీచర్ బదిలీ-**

**జి.వ చైర్మెన్ అన్యాయం!**

వాసిలి హైస్కూలు టీచరు ఎశ్. వెంకటేశ్వరరెడ్డిని బదిలీచేసి రెండు నెలలు నిండకముందే తిరిగి ఇక్కడికి రప్పించారట.

ఈ అయ్యవారు స్కూలుకు పొత్తుగా రాకుండా, రైస్‌మిల్లు నడుపుకుంటూ, పిల్లలకు ఇతరయ్యవార్లకు మధ్య తుంపులు పెడుతూ స్కూలును భ్రష్టుపట్టించాడని ఆలజడి రేగింది. గ్రామస్థులందరూ ఏకాభిప్రాయంగా, ఇతడిని సాగనంపమని కోరారు. డి.ఇ.ఓ. పిఇఒ వచ్చి చూసి, ఆరోపణలన్నీ నిజమని నిర్ధారించి చింతలమర్రికి బదలీచేశారు; అయితే ఇప్పటి జి.వ చైర్మెన్ శ్రీ ఎల్లసిరి శ్రీనివాసులురెడ్డి ఇచేసి ఖాతరు చేయకుండా వెనక్కు రప్పించారట.

చైర్మెన్ గారు-గ్రామమంతా మిమ్మల్ని అడిగినా ఒప్పుకుంటుంది; చేసింది తప్పు: వెంటనే సవరించుకోండి!

**పారి నృత్యం**

శ్రీహరికోటలోని పార్ క్రియేషన్ క్లబ్ 8 తేదీ కుమారి వద్దాలి ఆపర్ణ నృత్య కార్యక్రమం ఏర్పాటు చేసింది. క్లబ్ తరపున శ్రీ ఐ. టి. రామారావు స్వాగతించారు: శ్రీ బి టి ఎ రామాచార్యులు మెమెంటో ఇచ్చారు. శ్రీ జె. ఎం. హుస్సేన్ వందనాలు చెప్పారు.

---


నెల్లూరులో
మీకు నమ్మకమైన
**N.B.C.**
బాల్ బేరింగులకు
సంప్రదించండి!
అథరైజ్డు డీలరు:
సాధు నారాయణరావు & కో.,
సంతపేట ఫోను : 3920
నెల్లూరు.



**షెడ్డు - స్థలం**
**అమ్మబడును**
నెల్లూరు. మైపాడురోడ్, నవాబుపేటగేట్ వద్ద షుమారు 90 అంకణముల స్థలం లెవెల్ చేసి, అందులో 2000 కోళ్ళ ఫారం షెడ్ ఒక్కటిగాగాని విడిగాగాని అమ్మబడును. బోర్, ఎలక్ట్రిసిటీ వున్నది.
ఉడతా బలరామయ్య
W7/809-15 గురుతోట, గోపురంవీధి
రంగనాయకులపేట - నెల్లూరు


**జమీన్‌రైతు చందా**

| | |
|---|---|
| సంవత్సర చందా | 50-00 |
| ఆరునెలలకు | 26-00 |


నెల్లూరులో
**స్థలము, రేకుల షెడ్డు అమ్మబడును**
నెల్లూరు ఉత్తర విజయగోపాలపురం తడికల బజారులో రైస్ మిల్లులు, ఆయిల్ మిల్లులు మధ్య ఆయిలు మిల్లు దాల్ మిల్లు ఇతర ఇండస్ట్రీస్ ఏర్పాటు చేసుకొనుటకు షుమారు 80 అంకణముల స్థలములో 40 అంకణముల రేకుల కట్టుబడిగలిగి మెయిన్ రోడ్డుకు అనుకొని ఉత్తర-దక్షిణములుగా గల ప్రదేశము (3 ఫేస్ కరెంటుగల) అమ్మబడును. కావలసినవారు ఈ దిగువ ఫోనునంబరు వారితో సంప్రదించవలయును
ఫోను : 3496



ఇదిగో! క్రొత్త
**ప్రెస్టేజ్**


ప్రెషర్ కుక్కర్
ప్రెషర్ ప్యాన్
ఆథరైజ్‌డ్ డీలర్స్:
బాబు ఎలక్ట్రానిక్స్
ఫోన్: 4212
కాపువీధి, నెల్లూరు.


---


Estd. : 1981. Phone : 4017

THAMASOMA JYOTHIRGAMAYA · TRUTH PREVAILS · SIMHAPURI PUBLIC SCHOOL

# SIMHAPURI PUBLIC SCHOOL

( RESIDENTIAL SCHOOL )

( Recognised by I. C. S. E., New Delhi )

**NELLORE - 524 004. (A. P.)**

## INTRODUCES DAY SCHOLARS

**this Academic year at Simhapuri Centre, Vedayapalem Bus-stop.**

**for the Classes LKG, UKG, 1, 2, 3, 4, 5, 6 and 7**

★ BUS and LUNCH Facilities are Available (Optional)

**Last Date to receive Applications : 25-5-86.** **Entrance Test:** 1-6-86 at 8 a. m.

★ Prospectus Can be had from our office by paying Rs. 10/- by way of D. D drawn on School Name or Rs. 11/- D. D. to get it by Post

★ Prospectus are also availabe at Sri Raju Tutorials, Barracks, Nellore. Phone: 4843.

**M. S. RAJU,** M. A.. (Litt.) B. Sc. Principal.

**Y. MOHAN RAJU,** M. A., (Pol-Sci) M. A.(His)Dip: Pub, Ad. Principal-in-Charge. Senior School (Residential)

**A. V. Ravindra Kumar,** M. A., M. Phil. Principal-in-Charge. Junior School(Residential)

**Mr. FRANCIS DE QUOTE** M. A., B. Sc., B. Ed: Principal-in-Charge. (Day Scholars)


సంపాదకుడు … 17/170 …